www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 2 ఏప్రిల్ 2025
5
తిరుపతి



మధురై వెళుతున్న సీపీఎం రాష్ట్ర నాయకులకు ఘన వీడ్కోలు

గూడూరు రైల్వే స్టేషన్‌లో వీడ్కోలు పలుకుతున్న గూడూరు సీపీఎం నాయకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : నేటి నుండి 6వ తేది వరకు తమిళనాడు, మదురైలో జరిగే సి.పి.యం పార్టీ అఖిలభారత మహాసభలకు వెళు తున్న రాష్ట్ర ప్రతినిధులకు గూడూరు రైల్వే స్టేషన్లో తిరుకోయిల్ ట్రైన్ వద్ద మంగళవారం గూడూరు సి.పి.యం నాయకులు ఎర్రజెండాలతో, నినాదాలతో స్వాగతం పలికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జోగి శివకుమార్ , పుట్టా శంకరయ్య , పామంజి మణి , అడపాల ప్రసాద్ , బి. వి.రమణయ్య , తదితరులు పాల్గొన్నారు.

మా ఊరిలో మళ్లీ ఉరుసు

హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నాయుడుపేట గంధమహోత్సవం

ప్రజాశక్తి - నాయుడుపేట:

నాయుడుపేట పట్టణంలో హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా కులమతాలకు అతీతంగా జరుపుకునే హజరత్ షాహావలి గంధ మహోత్సవ వేడుక 9 సంవత్సరాల తర్వాత ఈనెల 3,4,5 తేదీలలో మూడు రోజులపాటు జరగనుంది. ఈ గంధ మహోత్సవాన్ని అత్యంత వైభోపేతంగా నిర్వహించనున్నట్లు హజరత్ షాహావలి దర్గా కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ వేడుకల్లో లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. అనేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణతో గంధ మహోత్సవం చాలా కాలం తరువాత అలరించనుంది. మూడవరోజు అన్నదానం కార్యక్రమంతో ఉరుసు ముగుస్తుంది. ఈ కార్యక్రమం కోసం నాయకులు, పోలీసు, వివిధ విభాగాల అధికారుల సహకారంతో అన్ని భద్రత ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు.

దాదాపుగా 55 ఏళ్ల ముందు నుంచి ఎలాంటి అవరోధాలు లేకుండా ప్రతి ఒక్కరు తమ ఇంటి పండగలా భావించి హిందూ ముస్లింలు ఐక్యంగా నిర్వహించుకునే వేడుక ఇది. ఎనిమిది సంవత్సరాల క్రితం పెత్తందారితనం కోసం హిందూ, ముస్లింల మధ్య తలెత్తిన గొడవ వల్ల 2017 నుంచి ఉరుసు జరగకుండా ఆపేశారు. ఈ వేడుకను మొట్టమొదటిసారి 1960 ప్రాంతంలో దోర్నాదుల వారు మొదలుపెట్టారు. నాయుడుపేట లోని వ్యాపారస్తులైన దోర్నాధుల చెంచు కృష్ణయ్య హజరత్ షహావళి దర్గా పై ఉన్న నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అప్పటినుంచి వారి ఇంటి నుంచి వచ్చే గంధంతో ఉరుసు కార్యక్రమం మొదలయ్యేది. ఈ దర్గా నిర్వహణకు దర్గా ముందు స్థలంలో కొన్ని కొట్లు నిర్మించి దర్గాకు ఆదాయ వనరులుగా మలిచారు. ఇదంతా కూడా అప్పట్లో దోర్నాధుల చెంచు కృష్ణయ్య సమక్షంలో జరిగింది. అప్పటినుంచి ఎలాంటి అవరోధాలు కలగకుండా ఉరుసు కార్యక్రమం నిర్వహిస్తుండేవారు. తర్వాత కాలంలో దర్గాపై పెత్తనం మాకు ఇవ్వాలని ముస్లింలు, మేము మొదలు పెట్టడం మాదే అంటూ హిందువులు ఇలా ఇరువురి మధ్య 8 ఏళ్ల ముందు తలెత్తిన ఈ చిన్న కారణంగా దీనిపై హిందూ ముస్లింల సంబంధించిన పెద్దలు కోర్టుకు వెళ్లడంతో అప్పటినుంచి ఉరుసు కార్యక్రమాన్ని ఆపేశారు. ఏవరూ చొరవ తీసుకోకపోవడంతో ఇన్నేళ్లు ఈ కార్యక్రమ నిర్వహణ ఆగిపోయింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఉరుసు జరిపించేందుకు పెద్దలు సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో అఖిల పార్టీలకు సంబంధించిన నాయకుల సమక్షంలో నాయుడుపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో బహిరంగ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి ఇరువర్గాల మధ్య సఖ్యత కుదిర్చారు.

అందరూ కలిసికట్టుగా నిలబడాలి

కుల, మతాలకతీతంగా ఆనందోత్సాహాల నడుమ పట్టణ ప్రజలంతా కలిసి చేసుకునే ఈ గందమహోత్సవ కార్యక్రమం ఇన్నేళ్లు జరుగక పోవడం బాధాకరం. ఇప్పటికి ఒక్క మాటపై నిలిచి ఈ వేడుక నిర్వహణ ఘనంగా చేద్దాం. ఇకనుంచి ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్విరామంగా నిర్వహిద్దాం.

-సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం

చిన్నప్పటి నుంచి ఉరుసు అంటే ఇష్టం

మా చిన్నతనంలో మా నాన్న మా అందర్నీ రెండు మూడు సార్లు ఈ కార్యక్రమానికి తీసుకొచ్చారు. అప్పటినుంచి ఉరుసంటే మాకు చాలా ఇష్టం. నేను ఎమ్మెల్యే అయ్యాక నా సమక్షంలో మళ్లీ అందరూ కలిసి ఉరుసు నిర్వహించుకోవడం చాలా గర్వంగా ఉంది. ఇలాంటి మంచి కార్యక్రమాల కోసం నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను.

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు హిందువులే

భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు మొదట హిందువులేనని, పూర్వీకుల ఆచారాల ప్రకారం మతాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ అందరం అన్నదమ్ములమే. ఇలాంటి ఉత్సవాల నిర్వహణతో ఐకమత్యం పెరుగుతుంది. కులమతాలకు అతీతంగా ఈ వేడుకలు జరుపుకుందాం.

- మున్సిపల్ వైస్ చైర్మన్, 786 సంస్థల అధినేత 786 ఎస్ కే రఫీ

హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనం ఉరుసు

ఉరుసు గంధ మహోత్సవ కార్యక్రమం నాయుడుపేటలోని హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనం. ఇంతపెద్ద కార్యక్రమానికి అన్ని పార్టీ నాయకులకు ఈ కార్యక్రమంలో భాగం కల్పించినందుకు ఆనందంగా ఉంది. ఎలాంటి అవరోధాలకు తావివ్వకుండా నాయుడుపేట గౌరవాన్ని నిలబెట్టేలా కార్యక్రమం జరుపుకుందాం.

- వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి

అన్నదమ్ముల మధ్య గొడవలు సహజం

నాయుడుపేటలో ఇంతవరకు ఏప్పుడు ఎక్కడ కూడా నువ్వు ముస్లిం, నేను హిందువు అనే విడదీసే పదాలు వినిపించలేదు. రక్త సంబంధీకులైన అన్నదమ్ముల మధ్య కూడా కొన్ని సందర్భాలలో విభేదాలు తలెత్తడం సహజం. చిన్న సమస్య కారణంగా ఇన్నేళ్లు ఉరుసు గంధ మహోత్సవం జరుపుకోకపోవడం విచారించదగ్గ విషయం. ఇప్పటికైనా సమైక్య భావంతో ఈ వేడుక ఘనంగా నిర్వహిద్దాం.

- సీనియర్ టిడిపి నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంభేటీ జయభాస్కర్ రెడ్డి

కులవివక్ష వ్యతిరేక పోరాట కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా మహాసభ యశోద నగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప ముఖ్య అతిథిగా పాల్గొని రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పోరాట కర్తవ్యాలపై దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 14 తేదీ అంబేద్కర్ జయంతి జిల్లా వ్యాప్తంగా చేప ట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా ఎన్.డి.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఈ.మధు, ఆర్.సురేష్, ఏ.ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా, ఆర్.వెంకటేష్, సహాయ కార్యదర్శిగా, డి.అరుణాచలం, ఎన్.రఘు, ప్రభాకర్, ఎస్.వెంకట య్య, కమిటీ సభ్యులుగా, మల్లికార్జున, విఘ్నేష్, మురగేష్, మునీంద్రా, శేషయ్య, చిరంజీవి, వెంకటేష్, అన్నపూర్ణ, నందయ్య, నారాయణ, వెంకటయ్య, సెల్వరాజ్, శ్రీనివాసులు, వెంకటేష్, దక్షిణామూర్తి, ఎల్లయ్య, బాలగురవయ్యలను ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు ఎన్.డి.శ్రీనివాసులు

ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటేష్

రాష్ట్రంలోనే పెన్షన్ పంపిణీలో తిరుపతి జిల్లా ఫస్ట్

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భరోసా పెన్షన్లను తిరుపతి జిల్లాలో 96.02 పంపిణీ చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచామని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్ బాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు ప్రణాళిక బద్ధంగా జిల్లా వ్యాప్తంగా పెన్షన్ పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లను చేసామన్నారు. లబ్ధిదారుడు ఇంటి వద్దనే పింఛన్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఏదైనా కారణం చేత లబ్ధిదారుడు పింఛను అందుకోలేని పరిస్థితుల్లో వారికి కూడా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెన్షన్లు అందజేయడం జరుగుతుందన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోండి : డీఎంహెచ్ఓ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: వేసవి దృష్ట్యా జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ సూచించారు. మంగళవారం తిరుపతి ఎపిఎస్ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ప్రయాణికుల సౌకర్యార్థం ఓఆర్ఎస్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘ రోగాలతో బాధపడేవారు(హై రిస్కు) వడ దెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అనంతరం ప్రయాణికులకు ఓ ఆర్ ఎస్. ప్యాకెట్స్‌తో బాటు వడ దెబ్బపై కర పత్రాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఆర్ టి సి రీజనల్ మేనేజర్ శ్రీ నరసింహులు, డిపిఎమ్ఓ డాక్టర్ శ్రీనివాసరావ్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ దీప్తి, జిల్లా ఎపిడెమి లాజిస్ట్ డాక్టర్ లావణ్య, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామ చంద్ర నాయుడు, డిప్యూటి డెమో కిరణ్ కుమార్ ఆశాకార్యకర్తలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల భద్రతా వైఫల్యాలపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ, తిరుపతి టౌన్:

తిరుమలలో వరుసగా జరుగుతున్న భద్రత వైఫల్యాలపై కేంద్రం జోక్యం చేసుకోవాలని ప్రధానమంత్రి, హోం మంత్రి, హోశాఖ కార్యదర్శులకు తిరుపతి ఎంపీ గురుమూర్తి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజున ఆరుగురు భక్తులు తొక్కిసలాటలో చనిపోయారు. అన్నదానం క్యూ కాంప్లెక్స్‌లో భక్తులను నియంత్రించలేక తొక్కిసలాట జరిగింది. నాన్ వెజ్ పదార్థాలను కొండపైకి తీసుకెళ్లి తిన్న ఘటనలు జరిగాయి. అలిపిరి చెక్ పాయింట్‌ను దాటుకొని సులభంగా గంజాయి ఆల్కహాలు తీసుకెళ్లి భక్తులను గాయపరిచారన్నారు. పవిత్రమైన పాప వినాశనం డ్యామ్‌లో నిబంధనలకు విరుద్ధంగా బోట్లను తిప్పారు. మార్చి 31న మతిస్థిమితం లేని వ్యక్తి బైక్‌పై తిరుమల కొండపైకి చేరుకున్నాడు. టిటిడి పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. దానివల్లే సమన్వయ లోపం, భద్రత లోపం తలెత్తింది. తిరుమల జాతీయ ప్రాధాన్యత కలిగిన పవిత్ర పుణ్యక్షేత్రం అని తెలిపారు. వరుసగా జరుగుతున్న భద్రతా వైఫల్యంపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా ఆయన కోరారు.

త్వరలోనే ప్రయాణికుల సేవలోకి తిరుపతి రైల్వే స్టేషన్

విలేకరుల సమావేశంలో స్టేషన్ డైరెక్టర్ కుప్పల సత్యనారాయణ

అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న స్టేషన్ డైరెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీవారి పాదాల చెంత, అత్యాధునిక సౌక ర్యాలతో తిరుపతి రైల్వే స్టేషన్ రూపుదిద్దుకుం టోంది. మంగళవారం జరిగిన మీడియా సమా వేశంలో రైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారా యణ మాట్లాడుతూ, త్వరలోనే ఈ స్టేషన్‌ను ప్రయాణికుల సేవలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికరణ, సుందరీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నా యని చెప్పారు. దశలవారీగా 300 కోట్ల రూపా యల భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్టు కొనసాగుతుందని, మొదటి దశలో మూడు అంతస్తులు, రెండవ దశలో మొత్తం పది అంతస్తుల భారీ భవనం నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ఈ విశాలమైన రైల్వే స్టేషన్లో 20 లిఫ్టులు, 22 ఎస్కలేటర్స్ ఏర్పాటు చేయబడతాయన్నారు. ఈ ఆధునిక సౌకర్యాలతో తిరుపతి రైల్వే స్టేషన్ దేశంలోనే ప్రముఖ స్టేషన్‌గా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను నార్త్ ఇండియా వీరేంద్ర కన్స్ట్రక్షన్స్ కంపెనీ చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే రైల్వే ఎక్స్టెన్షన్ ప్లాట్‌ఫామ్ పనులు పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటు లోకి తెచ్చినట్లు వెల్లడించారు. వేసవిలో ప్రయాణికులు ఇబ్బంది పడకుండా త్రాగునీటి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. పయా ణికుల వసతి సౌకర్యాలను మెరుగుపరుస్తూ, తిరుపతి రైల్వే స్టేషన్‌ను ప్రపంచ ప్రఖ్యాతిగాంచే విధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. విలేకరుల సమావేశం అనం తరం సత్యనారాయణ నిర్మాణ పనులను పరిశీలిం చి, సిబ్బందికి వేగవంతంగా పనులు చేయాలని సూచించారు. స్టేషన్ మాస్టర్ చిన్న రెడ్డప్ప, ఆర్‌పీ ఎఫ్, జి ఆర్‌పీఎఫ్, కన్స్ట్రక్షన్ సూపర్వైజర్లు, ఇంజ నీర్లు, ఏజెన్సీ సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.

నేడు టీటీడీ అధికారులతో సీఎం భేటీ

■ ప్రక్షాళన దిశగా అడుగులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: టిటిడి ఉన్నతాధికారులతో బుధవారం సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. టీటీడీలో పూర్తిస్థాయి ప్రక్షాళనతోపాటు అభివృద్ధి, భక్తులకు చేపట్టా ల్సిన సౌకర్యాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ సహకారంతో దర్శన సమయం కుదింపుపై చర్చ జరగనుంది. అన్నప్రసాదాల నాణ్యత పెంపు, ఒబెరాయ్ హోటల్‌కు మరో ప్రాంతాన్ని కేటాయించడం, శ్రీవారి ఆస్తుల పరిరక్షణ, అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం వంటి వివిధ అంశాలపై చర్చించ ´నున్నారు. తెలంగాణ రాష్ట్ర దర్శనం సిఫార్సులో లేఖలపై కూడా చర్చించనున్నారు. ఈ సమావేశానికి టీటీడీ బోర్డు చైర్మన్ బి.ఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఇన్చార్జి సివిఎస్‌ఓ హర్షవర్ధన్ రాజు, తిరుపతి, తిరుమల జేఈవోలు హాజరుకానున్నారు.

నేటి నుంచి ఎస్వీయూ దూర విద్య పరీక్షలు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం దూర విద్యా విభాగం ఆధ్వర్యంలో బుధవారం నుంచి దూరవిద్య పీజీ, యూజీ కోర్సులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య ఊకా రమేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 50 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధాన కేంద్రాలుగా 32,650 మంది విద్యార్థులు డిగ్రీ, పీజీ కోర్సులలో పరీక్షలు రాస్తున్నట్లు వెల్లడించారు. దూరవిద్యా కేంద్ర పరీక్షలను విద్యార్థులు ప్రశాంతంగా క్రమశిక్షణతో ప్రశాంతమైన వాతావరణంలో రాయాలని సూచించారు.

చెరువుల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: మునిసిపాలిటీల పరిధిలోని చెరువుల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్యలతో కలిసి చెరువుల సుందరీకరణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని చెరువుల ఆక్రమణ, సప్లై చానల్స్ పురోగతి పక్కాగా సరిచూసుకొని సుందరీకరణ, అభివృద్ధి పనులను ప్రణాళాకా బద్ధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలు సరదాగ కాసేపు గడిపేందుకు చెరువు దగ్గరకి వస్తారని వారిని ఆహ్లాదపరిచేలా అవసరమైన వసతులు, చెరువులు వద్ద కట్ట విస్తరణ గ్రీనరీ, లైటింగ్, బెంచీలు పూల మొక్కలు ఏర్పాటు చేసి పచ్చగా ఉండేలా సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. ట్యాంకుల వద్ద సప్లై చానల్స్ కూడా పునరుద్దించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, శ్రీకాళహస్తి రివెన్యూ అధికారులు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈఈ వెంకటేశ్వర ప్రసాద్, ఎస్ఈ శారద, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజు, ఏడి సర్వేయర్ అరుణ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ శ్యామ్ సుందర్, తుడ ఎస్ఈ కృష్ణారెడ్డి, తాసిల్దారులు భాగ్యలక్ష్మి, రామంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజులు కట్టేది మేమే.. బస్సు తోసేది మేమే..!

- వేలకు వేలు ఫీజులు కట్టినా స్కూలు బస్సు కదలాలంటే విద్యార్థులు చెయ్యి వెయ్యాల్సిందే ..!
- బస్సుల నాణ్యతా ప్రమాణాలు గాలికి వదిలేసిన అధికారులు
- పిల్లలు తిరిగి వచ్చేవరకు ఆందోళనలో తల్లిదండ్రులు
- పాఠశాల యాజమాన్యం వచ్చే విద్యా సంవత్సరానికైనా బస్సుల మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :

ప్రయివేట్ పాఠశాలలు, కాలేజీల యజమాన్యాలు ఒక్కో విద్యా సంవత్సరానికి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలల్లో ఫీజులు వసూళ్లు చేస్తుంటాయి. ఇందులో బస్సు ఫీజు అదనం. ఒక్కో స్కూలు ఒక్కోలా ఏడాదికి రూ.12 నుంచి, రూ.14 వేల వరకు విద్యార్థుల నుంచి బస్సు ఫీజు గుంజుతున్న పరిస్థితి. ఇక్కడి వరకు ఇలా ఉన్నా, బస్సులను ఫిట్‌గా ఉంచుకోవాలన్న కనీస ధర్మాన్ని ప్రయివేట్ యాజమాన్యాలు పాటించడం లేదు. దీంతో తరచూ మరమ్మతులకు గురవుతూ విద్యార్థులకు చుక్కలు చూపెడుతున్నాయి. దీంతో ప్రయివేట్ పాఠశాలలు, కాలేజీలకు తమ పిల్లల్ని పంపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు దిన దిన గండంగా గడుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే పట్టణంలోని ఓ ప్రముఖ ప్రయివేట్ పాఠశాలకు చెందిన బస్సు పట్టణ నడిబొడ్డులో మంగళవారం అర్ధాంతరంగా ఆగిపోయింది. ఒంటిపూట బడి ముగిసిన అనంతరం విద్యార్థులను పిల్లలకు చేరవేసేందుకు బయలుదేరిన బస్సు ఆగిపోవడంతో విద్యార్థులే ఆ బస్సును తోయాల్సి వచ్చింది.

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వందకు పైగా ప్రైవేట్ స్కూలు, కాలేజీ బస్సులు నడుస్తున్నాయి. వీటికి సరైన ఫిట్నెస్ లేకపోవడంతో తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికైనా బస్సులు పూర్తిస్థాయి ఫిట్నెస్‌తో నడపాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారమయ్యేంత వరకు దీక్ష విరమించం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : తమ సమస్యలు పరిష్కరించే వరకు దీక్షలు విరమించే ప్రసక్తి లేదని విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు డిస్కం అధికారులకు స్పష్టం చేశారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా మంగళవారం డిస్కం అధికారులు యూనియన్ నాయకులను పిలిచి చర్చించారు. ఆ చర్చలు కార్మికుల సమస్యలు పరిష్కారం దిశగా జరగలేదని, సమస్యలు పరిష్కరించేంత వరకు నిరాహార దీక్షలు విరమించబోయేది లేదని. యాజమాన్యం చొరవ తీసుకొని వారి జీతాలను పెంచాలని యూనియన్ నాయకులు కుమార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మదనపల్లి డివిజన్ కార్యదర్శి సుదర్శన్, నాగార్జున రెడ్డి, మునికృష్ణ, కిషోర్, ప్రసాద్, భార్గవ్, ముత్తు, తదితరులు పాల్గొన్నారు.

డిస్కం అధికారులతో చర్చిస్తున్న ఉద్యోగులు

సామాజిక పింఛన్ డబ్బుతో ప్రభుత్వ ఉద్యోగి పరార్

➤ పరారైన పశుసంవర్ధక శాఖ సహాయకుడు షేక్ షహీదుల్లా ➤ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): విధినిర్వహణలో కర్తవ్యాలను సక్రమంగా నిర్వర్తించకుండాపోవడం, బాధ్యతను విస్మరించిపై అధికారులతో ఇష్టాను సారం ప్రవర్తించడంతో పాటుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లకు సంబంధించి 63 మంది పెన్షన్ల నగదు రూ.2,63,000/- రూపాయలను తీసుకెళ్లిపోయిన పశుసంవర్ధక శాఖ సహాయకులు షేక్ షహీదుల్లాపై చార్జెస్ ఫ్రేం చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, విధులనుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. పశు సంవర్ధక శాఖ సహాయకులు, రైతు సేవా కేంద్రం, కాలమనాయుడు పేట, సత్యవేడు మండలంలో విధులు నిర్వర్తించే షేక్ షహిదుల్లా పలుమార్లు తన విధులకు అనధికారంగా గైర్హాజరు అవ్వడం, రైతుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం, పై అధికారులతో విధేయత లేకుండా ప్రవర్తించిన తీరుపై హెచ్చరికలు జారీ చేసిన మార్పు లేదన్నారు. నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు అందించాల్సిన నగదును పంపిణీ చేయకుండా విధులకు హాజరు కాకుండా పింఛను నగదును దుర్వినియోగం చేయడం పట్ల కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్ డబ్బుతో పరారైన షేక్ షహిదుల్లాపై సత్యవేడు ఎంపీడీవో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలోనే పింఛన్ల పంపిణీలో తిరుపతి జిల్లా ప్రథమ స్థానంలో ఏప్రిల్ మాసంలో నిలిచింది. పింఛన్ డబ్బులు పంపిణీ చేయకుండా ఒక ప్రభుత్వ ఉద్యోగి దానిని తీసుకొని పరారవడంతో లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి.

ఉద్యోగాలు పర్మినెంట్ చెయ్యండి

ఆప్కాస్, ప్రైవేట్ ఏజెన్సీలు వద్దు.. సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్ : మంగళవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆప్కాస్, ప్రైవేట్ ఏజెన్సీలు వద్దు, ఉద్యోగులను పర్మినెంట్ చేయండి అని డిమాండ్ చేస్తూ వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్యోగులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ధర్నాని ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆప్కాస్ రద్దు చేసి, ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఆప్కాస్‌లోనే కార్మికులకు జీతం, పిఎఫ్, ఈఎస్ఐలు సక్రమంగా ఉంటాయన్నారు. మున్సిపల్ పారిశుధ్యం, ఇంజనీరింగ్ కార్మికులకు అవుట్ సోర్సింగ్‌లో ఉన్నందున వారికి ఇవన్నీ సక్రమంగా వర్తించడం లేదన్నారు. కార్మికులంతా సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీఐటీయు జిల్లా జాయింట్ సెక్రెటరీ వి పెంచలయ్య, పట్టణ కోశాధికారి గోపాల్ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కిష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ వేడుకలు జయప్రదం చేయాలి

ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వంకి పెంచలయ్య

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో జరగనున్న సిల్వర్ జూబ్లీ వేడుకలను కళాశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వంకి పెంచలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆదరణతో గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని, ఈ సందర్భంగా మూడు నాలుగు తేదీలలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో వంకి అనూష, ధనుంజయ, మోహన్, డాక్టర్ రాజా మురగదాస్, ఏవో రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్షిక రుణం, జీవనోపాధుల ప్రణాళిక తయారి కార్యక్రమం

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడికండ్రిగ వెలుగు కార్యాలయంలో 2025 - 2026 ఆర్థిక సంవత్సరంలో మహిళా సంఘాలు వార్షిక ఋణం, జీవనోపాధుల ప్రణాళిక తయారు చేయడంపై శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపియం మునెయ్య మాట్లాడుతూ సిఎం నిర్దేశించిన ఒక కుటుంబం, ఒక జీవనోపాధి లక్ష్యానికి అనుగుణంగా గ్రామ సంఘం అసిస్టెంట్‌లతో పాటు, స్వయం సహాయక సంఘాలలోని 10వ తరగతి, ఆ పైన చదువుకొన్న ఆసక్తి గల మహిళలను 5 నుండి 6 సంఘాలకు ఒకరు చొప్పున గుర్తించి వారికి ఈ ప్రణాళిక తయారు చేయడంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుదని తెలిపారు. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ ఋణాలు గత ఆర్థిక సంవత్సరంలో కూడా విరివిగా ఇచ్చామని తెలిపారు. అంతకు రెండు రెట్లు ఎక్కువగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సీసీలు వెంకటరత్నం, వీరజిన్నప్ప, ఫీల్డ్ ఆఫీసర్ శరత్, అకౌంటెంట్ హిమగిరిజ మండల సమాఖ్య లీడర్లు, గ్రామ సంఘం అసిస్టెంట్‌లు, ఎన్యూమరేటర్లు, ఇతర బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణానికి వినతి

ప్రజాశక్తి -ఏర్పేడు : ఎంఎల్ఏ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలతో, ఏర్పేడు మండలం జడ్పీటీసీ డా. కావేరి తిరుమలయ్య తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.వెంకట నాగేంద్ర కుమార్‌ని కలిసి పాఠశాలల అవసరాలను పూర్తి చేయాలని వినతి పత్రం ఇచ్చారు. ప్రత్యేకించి ప్రహరీ గోడలు లేని పాఠశాలల గురించి వివరించారు. ప్రహరీ గోడలు లేని కారణంగా పాఠశాలల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఏర్పేడు మండలంలో ప్రహరీ గోడలు తక్షణమే అవసరమైన15 పాఠశాలల జాబితాను డిఈఓకు అందజేశారు. డిఈఓ సానుకూలంగా స్పందించి సర్వ శిక్ష అభియాన్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా అంచనాలు వేయించి, ప్రతిపాదనలు సిద్ధం చేసి పరిపాలన అనుమతులకోసం పంపుతామని హామీ ఇచ్చారు. ఈ సవేశములో ఏర్పేడు మండలం ఎంఈఓ 1 ప్రేమలత, ఎంఈఓ 2 దయాకర్‌లు పాల్గొని డిఈఓకు పాఠశాలల వివరాలు తెలియపరిచారు.

కూల్ డ్రింక్స్ వేస్టు.. కొబ్బరి నీళ్లే బెస్టు

ప్రజాశక్తి - రేణిగుంట: రేణిగుంట జిల్లాపరిషత్ బాలుర పాఠశాల, రేణిగుంట మండల ప్రాథమిక పాఠశాలల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం " కూల్ డ్రింక్స్ వ్యతిరేక దినోత్సవం " జరిగింది. జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు ఓ.వెంకటరమణ మాట్లాడుతూ "ప్రపంచంలో రెండు కోట్ల టన్నుల రసాయినాలను తాగుతున్నారని తెలిపారు. లీటరు కూల్ డ్రింక్ లో 0.0180 మిల్లీ గ్రాముల క్రిమి సంహారక రసాయనాలున్నాయన్నారు. కూల్ డ్రింక్స్ వ్యాపారంతో 50,000 కోట్ల రూపాయలు విదేశాలకు తరలి పోతోందన్నారు. వేసవి కాలంలో కూల్ డ్రింక్స్ బదులు మజ్జిగ, కొబ్బరి నీళ్ల లాంటివి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్చెం అరుణ, ఉమాపతి, వెంకటరమణలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్ : మండలంలోని వేలంపాడుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 427 మంది విద్యార్థులకు మంగళవారం యలంపాటి కోటేశ్వర బాబు వేసవికాలం దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

పశువుల దాహార్తికి నీటి తొట్టెల నిర్మాణం

నీటి తొట్టె నిర్మాణానికి పూజ చేసి ప్రారంభిస్తున్న గంజి మాధవయ్య

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం, పల్లె పండుగలో భాగంగా 67 పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి ఆమోదం లభించింది. ఒక్కో తొట్టికి రూ.32000/- మొత్తం 22 లక్షల రూపాయలు జారీ చేయడం జరిగింది. మండలంలో మొదటిగా తడుకు గ్రామపంచాయతీ హరిజనవాడలో సర్పంచ్ వెంకటేష్, గోపాలకృష్ణపురం పంచాయతీ సర్పంచ్ వేలాయుదయంల అధ్యక్షతన తొట్టి నిర్మాణ పనులకు రాష్ట్ర పద్మశాలి సంఘం డైరెక్టర్ గంజి మాధవయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో రమేష్ బాబు, ఉపాధి హామీ ఏపీఓ మమతారాణి , జెఇ కిరణ్ , టిఏ బాలకృష్ణ. క్షేత్ర సహాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి..!

◆ ఆలయంలో భజన మైకు సౌండు దగ్గర వివాదం మొదలు ◆ సోషల్ మీడియాలో వివాదస్పద పోస్టులు ◆ కౌంటర్ కేసుకోసం దాడి డ్రామా..?

కోసుకున్న గాయాలని వైద్యుల అనుమానం

ప్రజాశక్తి - రామచంద్రపురం : మండలంలోని రేకల చేను గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన భూపతిరెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసి గాయ పరిచిన సంఘటన జరిగింది. స్థానికుల సమాచారం మేరకు గ్రామంలోని వినాయకుడి గుడి వద్ద లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి శనివారం రాత్రి కొంతమంది మహిళలు భజనలు నిర్వహించారు. లౌడ్ స్పీకర్లను గ్రామంలోని కొంతమంది గృహాల వైపు తిప్పి ఎక్కువ శబ్దం వచ్చేలా భజనలు చేస్తుండగా గ్రామానికి చెందిన లీలా ప్రకాష్ రాత్రి 11:00 గంటల సమయంలో ఎక్కువ శబ్దం వల్ల నా ఆరు నెలల కుమార్తె నిద్రలో ఉలిక్కిపడి, ఏడుస్తున్నదని లౌడ్ స్పీకర్ సౌండ్ తగ్గించాలని గుడి వద్ద భజన చేసే వ్యక్తులను కోరాడు. ఆ సమయంలో భూపతి రెడ్డి సౌండ్ తగ్గించేది లేదు.. నీవల్ల అయింది చేసుకో అంటూ ఘర్షణకు దిగాడు. దీంతో మహిళలు సౌండ్ తగ్గిచ్చేస్తాము నువ్వు వెళ్ళు అని లీలా ప్రకాష్ రెడ్డిని సర్దుబాటు చేసి ఇంటికి పంపించేశారు. మరల భూపతి రెడ్డి లౌడ్ స్పీకర్ల సౌండ్‌ను పెంచి భజనలు చేయించాడు. దీంతో లీలా ప్రకాష్ మరలా గుడి వద్దకు వచ్చి 11 గంటల సమయంలో ఇలా చేయడం ఏంటని మైక్ లాక్కొని వెళ్ళాడు. ఆ సమయంలో భూపతి రెడ్డి భజన బృందంతో లీలా ప్రకాష్ రెడ్డి గొడవ పడుతున్న దృశ్యాలను వీడియో తీసి గ్రామానికి చెందిన కొర్లగుంట రాజశేఖర్ రెడ్డికి పంపించాడు. కొర్లగుంట రాజశేఖర్ రెడ్డి భజనను అడ్డుకోవడం కుట్ర అని, భక్తులపై దాడి అని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశాడు. వాటికి తోడు లీలా ప్రకాష్ ఎమ్మెల్యేతో ఉన్న ఫోటో కూడా పెట్టాడు. దీంతో లీలా ప్రకాష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు భూపతి రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలకు ఫోన్ చేసి మంగళవారం ఉదయం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని చెప్పారు. మంగళవారం తెల్లవారుజామున 1 గంట ప్రాంతంలో భూపతి రెడ్డి ఇంటిముందు నిద్రిస్తుండగా, అతని ఎడమ వైపు డొక్కలో, మెడ కింద భాగంలో గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో గాయపరిచి, నన్ను చంపేస్తున్నారని అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి చూడగా సంఘటనా స్థలం వద్ద ఎవరూ లేరు. వెంటనే 108కు ఫోన్ చేసి భూపతిరెడ్డిని చికిత్స నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్‌కు తరలించారు. విషయం తెలిసిన తెలుసుకున్న తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు రేఖలు చేను గ్రామంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రైనీ ఐపిఎస్ బొడ్డు హేమంత్, చంద్రగిరి డిఎస్పి బి.ప్రసాద్, ఎంఆర్ పల్లి సీఐ టి.చిన్న గోవిందు, ఇన్చార్జి ఎస్ఐ రవీంద్ర నాయక్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి విచారించారు. పోలీస్ క్లూస్ టీం వేలిముద్రలను సేకరించారు. గుర్తు తెలియని వ్యక్తులు భూపతిరెడ్డిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్ సి పురం పోలీసులు తెలిపారు.

కౌంటర్ కేసు కోసమే కత్తితో దాడి చేసినట్లు సృష్టించారా..?

మతద్వేషాలను రెచ్చగొట్టేలా, లీలా ప్రకాష్ రెడ్డి వ్యవహరించినట్లు, ఎమ్మెల్యే పులివర్తి నానితో టిడిపి కార్యకర్తలు కలిసి తీసుకున్న ఫోటోను పెట్టి టిడిపి పార్టీని డామేజ్ చేసేలా చిత్రీకరించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ చేసినందుకు లీలా ప్రకాష్ రెడ్డి, భూపతి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గ్రూప్ అడ్మిన్లపై కేసు పెట్టినందుకు ప్రతీకారంగా కేసుకు కౌంటర్‌గా వాళ్లపై కూడా కేసులు పెట్టించేందుకు భూపతి రెడ్డి శరీర బాగాలపై చిన్నపాటి గాయాలు చేసి కత్తితో దాడి చేసినట్లు సృష్టించారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కత్తితో దాడి చేసినట్టు లేదు, కత్తితో కోసుకున్నట్లు ఉందని వైద్యులు తెలిపినట్లు సమాచారం.

క్రైం న్యూస్

మంగళం తుడా క్వార్టర్స్‌లో భారీ చోరీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తుడా క్వార్టర్స్ ఎంఐజి 510 వెంకటరాజు ఇంట్లో భారీ దొంగతనం జరిగింది. బాధిత వెంకటరాజు పోలీసు లకు తెలిపిన వివరాల మేరకు గుంటూరుకు తన వ్యక్తిగత పనిపై వెళ్లానని, తిరిగి ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి ఉండడాన్ని చూసి దొంగతనం జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 98 గ్రాముల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి ఆభరణాలు, లక్ష రూపాయల నగదును దొంగలు దోచుకు వెళ్ళినట్టుగా ఫిర్యాదు చేశారు. దీనిపై తిరుచానూరు సునీల్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వరుస దొంగతనాలతో తుడా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

చీటీల వ్యాపారి అదృశ్యం

చంద్ర నారాయణ (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొర్లగుంట మారుతి నగర్ లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు మారుతి నగర్‌లో నివాసము వుంటూ చీటీల వ్యాపారం నిర్వహిస్తున్న చంద్ర నారాయణ (37), మార్చి నెల 24న ఇంటి నుండి బయట వెళ్లిన వ్యక్తి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై గాలింపులు చేపట్టారు. చంద్రనారాయణ ఆచూకీ తెలియకపోవడంతో భార్య ప్రియాంక ఈస్ట్ పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సామాజిక పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మంగళవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం సత్యవేడు నియోజకవర్గం, బుచ్చి నాయుడు కండ్రిగ మండలం, కాంపాలెం గ్రామంలో వృద్ధులకు ఫించన్ పంపిణీ చేశారు. అనంతరం కాంపాలెం హరిజనవాడలో సిసి రోడ్డును ప్రారంభించారు. బీసీ కాలనీలో డయాలసిస్ పేషెంట్‌కు పెన్షన్ అందించారు. అగ్రికల్చర్ కార్యాలయంలో అర్హులైన రైతులకు రోటవేటర్లు, ట్రాక్టర్ నగళ్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్‌లు పెంచిన ఘనత చంద్ర బాబుదే..

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : మంగళవారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు యరమాపు హేమ కుమార్ రెడ్డి, అల్లం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో వేగంగా అభివృద్ధి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పెన్షన్ల ద్వారా గూడూరు నియోజకవర్గంలో ప్రతినెల 16 కోట్ల 57 లక్షల రూపాయలు నగదును లబ్ధిదారులకు అందిస్తున్నామని అలాగే వచ్చే నెల తల్లికి వందనం పథకం ప్రారంభమవుతుందని ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తప్పక అమలు చేస్తారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశంసునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని మూడవ వార్డులో మంగళవారం ఆయన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు , నాయకులు సిలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, చంద్రమౌళి, నరసింహులు నాయుడు, మోహన్, రమేష్, శ్రీధర్, అల్లి భాష, రహీం తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం ఉదయం పల్లె వీధి, ఎల్లపురెడ్డి కాలనీల్లో పెన్షన్లు పంపిణీ చేశారు. నగరంలో 18,714 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 21లక్షల 47వేల రూపాయలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నరసింహాచ్చారి, ఎస్కె బాబు, నరనరేంద్ర, బుల్లెట్ రమణ, తిరుత్తణి వేణుగోపాల్, దూది శివ, జేడబ్ల్యూ విజయ్ కుమార్, మహేష్ యాదవ్, రవి, విజయలక్ష్మి, రాజా రెడ్డి, బాబ్జీ, మనోజ్, సునీల్ చక్రవర్తి, అశోక్, కోదండ, బాలాజీ, ఇనుకొండ సుబ్రమణ్యం, వరప్రసాద్, నరసింహ యాదవ్ , ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, అముదాల వెంకటేష్, కుప్పయ్య, జగదీష్, జ్ఞాన, హేమ, అనితా, బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : సోషలిస్టు దేశమైన క్యూబా ప్రజలను ఆదుకోవడం కోసం జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గూడూరు పట్టణంలో సి.ఐ.టి.యు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వివేకానంద రోడ్డు, రైతుబజార్, మార్కెట్ సెంటర్, ముత్యాలపేట, పలు ప్రధాన కూడళ్లలో కరపత్రాలు చేత పట్టుకొని విరాళాలు సేకరించారు. సేకరించిన 1600 రూపాయలు జిల్లా సెంటర్‌కు పంపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో ఏర్పడిన క్యూబా సంఘీభావ కమిటీ సంఘీభావ నిధికి పిలుపునివ్వగా, సి.ఐ.టి.యు ఆంధ్ర ప్రదేశ్ కమిటీ, తిరుపతి జిల్లా కమిటీలు వారాళాలు సేకరించి క్యూబా దేశ ప్రజలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు గూడూరు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య, గూడూరు సి.పి.ఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జోగి శివకుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు పుట్టా శంకరయ్య, నాయకులు వి. భాస్కర్ రెడ్డి,బి. నారాయణ, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతికోసం కృషిచేయండి

ప్రజాశక్తి - పిచ్చా టూరు: మహిళల అభ్యున్నతే ధ్యేయంగా వెలుగు ఉద్యోగులు, సిబ్బంది, ఎన్యుమరేటర్స్ పనిచేయాలని డి.ఆర్.డీ.ఏ పీడీ శోభన్ బాబు సూచించారు. మంగళవారం పిచ్చాటూరులో నిర్వహించిన వెలుగు కార్యక్రమానికి విచ్చేసిన పిడి శోభన్ బాబు ఎన్యుమరేటర్స్‌కు జరుగుతున్న వార్షిక రుణ, జీవనపాదుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఐదు మహిళా సంఘాలకు ఒక ఎన్యుమరేటర్ ఉన్నారని, వారి ద్వారా ప్రభుత్వం అందించే పథకాలు సంఘాలకు చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం చంద్రకళ, సీసీలు సుబ్రహ్మణ్యం, రజిని, నాగేంద్ర రావు, విఓఏలు, సంఘ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కోటకు న్యూరాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర రాక

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని ఎన్‌సిఆర్ నగర్‌లో ఉన్న జనతా క్లినిక్ ఆసుపత్రికి బుధవారం నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ నుండి న్యూరాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర రానున్నట్లు జనతా క్లినిక్ ఆసుపత్రి డాక్టర్ ఎమ్.జగదీష్, డాక్టర్ ఉమేరాలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం డాక్టర్ జగదీష్ మాటాడుతూ కోట, వాకాడు, చిట్టమూరు మండలాల పరిధిలో బ్రెయిన్ స్ట్రోక్, తలనొప్పి, తల తిరగడం, నరాల వ్యాధి, వణుకు, వెన్నుపూస, జ్ఞాపకశక్తి సమస్యలు, నిద్ర సమస్యలు, నడుము నొప్పి లాంటి సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునన్నారు. అదేవిధంగా ప్రతి నెల మొదటి బుధవారం కిమ్స్ ఆసుపత్రి న్యూరాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర కోట జనతా క్లినిక్ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారన్నారు.

కార్మికుల పిల్లల కోసం 'రాక్వర్త్' విద్యా భరోసా

ప్రజాశక్తి - సత్యవేడు : శ్రీసిటీలోని రాక్‌వర్త్ సిస్టమ్ ఫర్నీచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, కంపెనీ కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా సామాజిక బాధ్యత పట్ల తన నిబద్ధతను చాటుకుంటోంది. 1వ తరగతి నుంచి ఇంజనీరింగ్ విద్య వరకు విద్యా ఫీజులు పూర్తిగా చెల్లిస్తూ పిల్లల చదువులను ప్రోత్సహి స్తోంది. పరిశ్రమలో దిగువస్థాయి ఉద్యోగులకు, వారి సీనియారిటీ ఆధారంగా ఎంపిక చేసి, వారి పిల్లలకు చేయూత ఇస్తున్నారు. పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శైలేష్ కుమార్, తన తల్లి జ్ఞాపకార్థం మీనాదేవి మెమోరియల్ ట్రస్ట్ పేరిట గత నాలుగేండ్లుగా ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నారు. మంగళవారం కంపెనీ ఆర్థిక వార్షిక దినోత్సవ పూజ సందర్భంగా, లబ్ధిదారుల కుటుంబాలకు విద్యా సహాయక పత్రాలను శైలేష్ కుమార్ సింగ్ అందజేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 22 మంది పిల్లలకు 15 లక్షల రూపాయలను నేరుగా ఆయా విద్యా సంస్థలకు చెల్లించేలా ఏర్పాట్లు చేశారు. కంపెనీ చొరవను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రశంసించారు. మొత్తంగా ఇప్పటివరకు 40 మంది పిల్లలకు 31 లక్షల రూపా యలు విద్యా పెట్టుబడి సాయాన్ని రాక్‌వర్త్ అందచేసింది. 2026 నాటికి 100 మందికిసాయం పరిధిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

నేడు విశ్వంలో ఉచిత పాలిటెక్నిక్ మోడల్ ఎంట్రన్స్ టెస్ట్, అవగాహన సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి, వరదరాజనగర్ విశ్వం విద్యా సంస్థలలో విద్యార్థులకు పాలిటెక్నిక్ సెట్ 2025, ఏపీ.ఆర్.జే.సి. మోడల్ ఎంట్రన్స్ టెస్ట్, ఉచిత అవగాహన సదస్సు ఈరోజు ఉదయం 9 గంటలకు నిర్వహించబడుతుందని విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షలకు అనుగుణంగా ఈ నమూనా పరీక్ష నిర్వహించబడుతుందని, గత ఏడాది పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఫలితాల్లో తమ విద్యార్థి 118/120 మార్కులతో ప్రథమ ర్యాంకు సాధించినట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు 86888 88802 / 93999 76999 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

జగన్ ఎస్సీ వర్గీకరణపై వైఖరి చెప్పాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ పట్ల తన వైఖరి ఏంటో బహిరంగంగా ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నరేంద్రబాబు మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి వలనే ఎస్సీ వర్గీకరణ జరుగుతోందని, మాదిగల సంకల్పం కోసం మందకృష్ణ మాదిగ వీరోచిత పోరాటం చేస్తున్నారన్నారు. కొంతమంది మాదిగ దళారీలతో మాదిగ జేఏసీని ఏర్పాటు చేసి తమ వేళ్ళతోనే తమ కళ్ళను పొడుచుకునేలా జగన్ తమాషా చూస్తున్నారని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ నాయకులు గోపి, వాసుదేవరావు, రాజేంద్ర, శివయ్య పాల్గొన్నారు.

ఎస్వీయూలో కోర్సుల విలీనం రద్దు చేయాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యార్థులు సంఖ్య తక్కువగా ఉందంటూ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాలు అని చెబుతూ ఉన్నతాధికారులు కోర్సులను విలీనం చేయడం భారత విద్యార్థి సమాఖ్య తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉసిరికాయల అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆమన మయాట్లాడుతూ ఎస్వీయూలో విభాగాల విలీన ప్రక్రియ మానుకోకుంటే ప్రిన్సిపాల్ ఆఫీసులను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

మార్కెట్‌లో వసతులు మెరుగు పరుస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌లో గేట్ ను మంగళవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో కనీస వసతులు మెరుగుపరచనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మార్కెట్‌లో వినియోగదారులు పరిశుభ్ర వాతవరణంలో కొనుగోలు చేసేలా చూడాలని వ్యాపారులను ఆయన కోరారు. వ్యాపారులు కలిసిమెలిసి మెలగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నారెడ్డి యువరాజ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పొరేటర్లు ఎస్కె బాబు, అన్నా అనితా యాదవ్, పులిగోరు మురళీ, దొరై రాజ్, మునిచంద్ర, రాజా రెడ్డి, మహేష్ యాదవ్, కేఎంకే లోకేష్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు, సప్తగిరి బ్యాంక్ మేనేజర్ టి.దినేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఇసుక తాగేలిలో ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఖాతాదారులకు బ్యాంకు డిపాజిట్‌లపై వివరాలు తెలియజేశారు. కస్టమర్ కాంపెయిన్‌లో భాగంగా వివిధ గ్రామాలలో క్యాంపెయిన్ నిర్వహించారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని త్యాగరాజావీధిలో కొలువై ఉన్న శ్రీ కల్యాణ వీరభద్ర స్వామి దేవాలయంలో మంగళవారం మునిమోహన్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.

ముగిసిన పదో తరగతి పరీక్షలు

ప్రజాశక్తి -కోట : మార్చి 17వ తేదీ ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు మంగళవారం సాంఘిక శాస్త్రం పరీక్షతో ప్రశాంతంగా ముగిశాయి. ప్రారంభం నుండి చివరి వరకు కోట మండల కేంద్రంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించారు.

వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ వెండింగ్ జోన్ ఏర్పాటు చేయాలి

తహశీల్దారుకు సిపిఐ నాయకుల, వీధి వ్యాపారుల వినతి పత్రం

ప్రజాశక్తి - తడ : తడ, కండ్రిగ బజారులో అనేక సంవత్సరాలుగా వీధి వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న పేదలకు ప్రత్యామ్నాయ స్థలాన్ని ఏర్పాటు చేయాలని ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఇలప నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సి.సుధాకర్ రెడ్డితో కలిసి వీధి వ్యాపారుల సమస్యలపై తాసిల్దార్, ఎంపీడీవో, పంచాయితీ కార్యదర్శిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడ కండ్రిగ బజారులో తరతరాలుగా అనేకమంది నిరుపేదల దళితులు వీధి వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారని గతంలో 2001లో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఎంతో కాలంగా వీధి వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారస్తులు వారి జీవనోపాధిని కోల్పోవడంతో అప్పటి అధికారులు వీధి వ్యాపారాలకు ప్రత్యామ్నాయంగా బజారు దక్షిణం వైపు బస్టాండ్‌కు ఉత్తరం వైపు ఖాళీ స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు. నాటి నుండి గత 25 సంవత్సరాలుగా అక్కడే వీధివ్యాపారం చేసుకుంటూ వారు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. అయితే శుక్రవారం సాయంత్రం వీధి వ్యాపారుల వద్దకు స్థానిక పోలీసులు, రహదారి అధికారులు వచ్చి రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నందున ఐదు రోజులలో అక్కడి నుంచి ఖాళీ చేయాలని ఆదేశాలు ఇచ్చారని ఉన్నఫళంగా ఖాళీ చేసి వెళ్ళమంటే వారు జీవనోపాధి కోల్పోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ స్థలం చూపించి వారి జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, సుప్రీంకోర్టు మార్గ నిర్దేశానుసారం వీధి వ్యాపారుల చట్టం 2014ను అనుసరించి వీధి వ్యాపారులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెరివి బాలు, వీధి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

రేపు రోటరీ హ్యూమన్ మిల్క్ బ్యాంక్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రోటరీ క్లబ్ సౌజన్యంతో తిరుపతి ప్రభుత్వ ప్రసూతి శిశు వైద్యశాలలో నిర్వహిస్తున్న రోటరీ హ్యూమన్ మిల్క్ బ్యాంక్ మొదటి వార్షికోత్సవంను మూడవ తేదీ గురువారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు రోటరీ మిల్క్ బ్యాంక్ ప్రాజెక్ట్ చైర్మన్ టెంకాయల దామోదరం తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో రోటరీ క్లబ్ సభ్యులతో కలసి ఆయన మాట్లాడారు. రోటరీ హ్యూమన్ మిల్క్ బ్యాంక్ రాష్ట్రంలోని అనలైజర్ తో కూడిన ప్రథమ బ్యాంక్ అన్నారు. పూర్తి ఆరోగ్యంతో ఉన్న తల్లుల నుండి స్వచ్ఛందంగా సేకరించిన తల్లిపాలను పాశ్చరైజేషన్ చేసి సురక్షితమైన పాలుగా నిర్ధారించిన తరువాత నెలలు నిండకముందే జన్మించిన శిశువులకు, తక్కువ బరువు గల వారికి, తల్లిపాలు చాలని పుట్టిన బిడ్డలకు ఉచితంగా అందించబడుతుందన్నారు. ఈ ఏడాది కాలంలో 1806 మంది ఆరోగ్యకరమైన తల్లుల నుండి 247 లీటర్ల తల్లిపాలను సేకరించి 242 లీటర్ల పాలను 3475 మంది పిల్లలకు అందించినట్లు వివరించారు. గ్లోబల్ గ్రాంట్స్ ద్వారా రూ.35 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఈ మిల్క్ బ్యాంకును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సోము రవికుమార్, రెడ్డప్ప రెడ్డి, మాగం హేమచంద్ర, రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్వీయూ గ్యాస్ గోడౌన్, స్టోర్స్‌లో సిబ్బంది తొలగింపు

నిరసన తెలిపిన ఉద్యోగులు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గ్యాస్ గోడౌన్, స్టోర్స్‌లలో పనిచేస్తున్న 17 మంది సిబ్బందిని తొలగిస్తున్నట్లు కోఆపరేటివ్ సొసైటీ స్టోర్స్ ఇన్చార్జి అధికారి అరుణ ఉత్తర్వులు వెలువరించారు.గత ప్రభుత్వం హయాంలో అవినీతి, అక్రమాలు జరిగాయని యూనివర్సిటీ నుంచి పలువురు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. దీని ఆధారంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డైరెక్టర్‌గా ఉన్న డాక్టర్ వివేకానంద రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. డైరెక్టర్ బోర్డులోని సభ్యుల రాజీనామాలు కూడా కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఆమోదించారు. అయితే గత కొంతకాలంగా స్టోర్స్‌లో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టిన ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలోని కమిటీ రాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీకి తన రిపోర్టు సమర్పించినట్లు సమాచారం. అయితే ఇటీవల ఏం జరిగిందో తెలియదుగానీ స్టోర్స్‌లో అధిక సిబ్బంది ఉన్నారనే కారణంతో దాదాపుగా 17 మందిని తొలగించారు. దీంతో ఆ సిబ్బంది మంగళవారం గ్యాస్ గోడౌన్ ఎదురుగా తమకు న్యాయం చేయాలని ప్లకార్డులతో నిరసనలకు దిగారు. ఎలాంటి కారణం లేకుండా స్టోర్స్, గ్యాస్ గోడౌన్ సిబ్బందిని తొలగించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తిరిగి తమను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వేసవి దృష్ట్యా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం అధికారులు ప్రారంభించారు. ఎండ తీవ్రత నేపథ్యంలో భక్తుల ఉపశమనానికి ఆలయ అధికారులు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దేవాదాయ శాఖ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆలయాల్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్ఎస్‌యులో ఘనంగా ఉత్కల దివసోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఉత్కల పరిషత్, తెలుగు విభాగం, వేమ భూపాల కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో కల్చరల్ ఇంటిగ్రేషన్, ప్రమోషన్, పరస్పర సంస్కృతి అధ్యయనంలో భాగంగా మంగళవారం ఉత్కల దివస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పలదడియం భరత్ శర్మ అష్టావధాన కార్యక్రమం సభికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఒడిస్సా చైర్ డైరెక్టర్ డా.జ్ఞాన రంజన పండా, డా.పరమిత పండ, డా. కె.లీనాచంద్ర, విభిన్న విభాగాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM VIII ADDL. DISTRICT JUDGE, CHITTOOR
M.V.O.P. No 169 of 2023
Between:-
M.Navaneethamma ... Petitioner
And:-
Kalathuru Sunil Reddy and others ... Respondents
NOTICE TO THE 2ND RESPONDENT
To,
Syed Masthan, S/o Syed Hussain, Owner of the Tempo bearing No. AP 26 TK 0577
R/o D.No. 10-430, Gudur, Present Tirupati District (Previously Nellore District)
Sir, Please take notice that the petitioner filed the above claim petition for the injuries sustained by her in road traffic accident against the respondents for grant of compensation, you are here by summoned to appear before the above said court on **02-05-2025 at 10-30 A.M** in person of by pleader duly instructed and able answer to all material questions relating to the said clime, failing witch the matter will be decided against you as per law.
Sd/-V.R.RAMAKRISHNA
Advocate for Petitioner,Chittoor, A.P
Cell. 09440206050.

BEFORE THE HON'BLE SUBORDINATE JUDGE AT TIRUTTANI
IA NO.1 OF 2022
-Vs-
HMOP.NO. 93 OF 2019
J. Harikrishnan, S/o Jayaraman ...Petitioner
V/s
Dasari Supriya @ Supriya @ Priya W/o J.Harikrishnan & D/o D.Subramaniyam ..... Respondent
TO
Dasari Supriya @ Supriya @ Priya W/o J.Harikrishnan & Dio D.Subramaniyam, 4-60/1, K.B.R.Puram Village, Puttur Mandalam, Chittoor District, Andhra Pradesh. ...Respondent
Take notice that the above case is posted to 28-04-2025 at 10.30am before the Hon'ble Subordinate Judge At Tiruttani for your appearance either in person or through pleader without fail or otherwise the matter will be decided in your absence.
N.MOHAN.,
ADVOCATE, TIRUTTANI
Counsel for the Petitioner

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL 1ST CLASS MAGISTRATE: PUTTUR
O.S. No.56/2015.
BETWEEN:
D.Sankaramma and others ...Plaintiffs
AND:
K. Bala Subramanyam and others ...Defendants
SUMMONS TO RESPONDENTS NO. 12 & 13
12: K. Aravind Krishna, S/o K. Muninagulu, aged 40 years,
13: K. Anil Kishore, S/o K. Muninagulu, aged 37 years, No. 11 to 13 are residing at 102, Sreepadha Ramachandra Nilayam, Tirupati Town and District. ...Defendants No. 12 & 13
Please take summons that, the above case was filed by the plaintiffs as against you and some others for declaration and consequential relief of permanent injunction in the above court and the same is posted on: 15.04.2025. Hence you are here by directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.
Hg. date: 15.04.2025
G. Raja Reddy, B.Com, L.L.B.
P. Kumarvel, B.Com, L.L.B.,
Advocates Puttur.